ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

పొందూరు/నరసన్నపేట: వైకుంఠ ఏకాదశికి ఎంతో విశిష్టత ఉందని శ్రీశైలం శ్రీబాలాసిద్ధి పీఠాధిపతి సద్గురు భవానీ స్వామి చెప్పారు. శుక్రవారం పొందూరు మండలం లైదాం శివానంద ధర్మక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. నరసన్నపేట వెంకటేశ్వరాలయం, రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


లైదాంలో ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరిస్తున్న శ్రీశైలం భవానీ స్వామి


నరసన్నపేటలో వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ధర్మాన కృష్ణదాస్ దంపతులు

క్రీడలతో మానసికోల్లాసం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు రావికంటిపేటలో నిర్వహిస్తున్న జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.50 వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.20 వేలు చొప్పున అందజేస్తామని రవికుమార్ చెప్పారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, పార్టీ జిల్లా మేధావుల విభాగ అధ్యక్షుడు కొప్పల ఈశ్వరరావు, పార్టీ నాయకులు మూడడ్ల రమణమూర్తి, లావేటి విశ్వేశ్వరరావు, సురవరపు తిరుపతిరావు, వండాన కృష్ణ, గజేన మోహన్‌రావు, జి.అప్పలనాయుడు, మజ్జి నాగేశ్వరరావు, మామిడి రమేష్, జిల్లా కబడ్డీ అసోషియేషన్ మెంబర్లు పాల్గొన్నారు.

నిప్పంటుకుని మహిళకు గాయాలు

మెళియాపుట్టి: మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ బరబొంతు గిరిజన గ్రామంలో నిప్పంటుకుని మహిళ గాయాలపాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. లింగుపురం భారతి కట్టెల పొయ్యి వద్ద చలి కాగుతుండగా దుప్పటికి నిప్పంటుకుంది. కుటుంబ సభ్యులు ఆర్పడానికి ప్రయత్నించినా అప్పటికే వెనుక భాగం కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా.. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

వీఆర్‌ఏ మృతికి సంతాపం

నరసన్నపేట: ఉర్లాం రెవెన్యూ గ్రామంలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న ఉర్లావు చిన్నప్పయ్య (65) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో తహసీల్దార్ సత్యనారాయణ సంతాపం వ్యక్తం చేశారు. వీఆర్‌ఓ బూరాడ ప్రసాద్ దహన ఖర్చుల కింద రూ.10 వేలు చెల్లించారు. చిన్నప్పయ్య మృతి పట్ల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విభాగం నరసన్నపేట ప్రతినిధి సతివాడ రామినాయుడు సంతాపం తెలియజేశారు.

నాటుబాంబు పేలుడు ఘటనలో కేసు నమోదు

మెళియాపుట్టి: మండలంలోని భరణికోట పంచాయతీ కోధుకొలిగాం గ్రామంలో గురువారం రాత్రి నాటుబాంబు పేలిన ఘటనలో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షిలో ప్రచురితమైన కథనానికి పాతపట్నం సీఐ రామారావు, ఎస్సై రమేష్‌బాబు స్పందించి శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. బాంబు తయారీకి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఇటువంటి పేలుడు పదార్థాలను ఎవరు తయారు చేస్తున్నారనే కోణంలో దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ఏనుగుల బాధితుడికి ఆర్థిక సాయం

పాతపట్నం: కొత్తూరు మండలం కడుమ గ్రామానికి చెందిన కిల్లారి రాములు 2023 మే 8న జరిగిన ఏనుగుల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా రాములుకు రూ.75 వేలు చెక్ అందజేశారు. కార్యక్రమంలో రేంజర్ పి.అమ్మన్నాయుడు, ఎఫ్‌ఎస్‌ఓలు ఎల్.ఈశ్వరరావు, పి.యశస్వి, ఎఫ్‌బీవో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఏపీఎల్ సూపర్‌సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కొద్దిసేపు క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, సభ్యులు సనపల మోహన్ సురేష్ పాల్గొన్నారు.

నవోదయ మోడల్ టెస్ట్‌కు విశేష స్పందన

బూర్జ: మండలంలోని బూర్జ జెడ్పీ హైస్కూల్, జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించి నవోదయ మోడల్ పరీక్షకు 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. కొరికాన భానుచంద్ర(నరసన్నపేట), యర్నాగుల కీర్తిక(సంతబొమ్మాళి), గుంటముక్కల కీర్తిక(సంతకవిటి), కొన్నూరు కుసుమ(రాజాం) తొలి నాలుగు స్థానాలు సాధించారని పెద్దపేట ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎన్.శ్యామసుందరరావు, బి.ధనుంజయరావు, జిల్లా రిసోర్స్‌పర్సన్ డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని తిరువీధి

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో పుష్యమాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభించి శ్రీముఖలింగేశ్వరునికి అర్చనలు, అభిషేకాలు, పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులను చక్కగా అలంకరించి తిరువీధి నిర్వహించగా భక్తులు హారతులిచ్చారు.

ఆదివాసీలకు వితరణ

కొత్తూరు: మండలంలోని ఆల్తి పంచాయతీ రేంగుడ, ఇప్పగూడ గిరిజన గ్రామాల్లో ఆదివాసీలకు ఆడపిల్లల సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పొందూరు గ్రామ సచివాలయం మహిళా పోలీస్ లావణ్య శుక్రవారం వస్త్రాలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇలిషా, ఫౌండేషన్ ప్రతినిధులు రాము, హేమలత పాల్గొన్నారు.

గోకులం ప్రారంభం

బూర్జ: ఒ.వి.పేట, ఒప్పివాడ గ్రామాల్లో గోకులం షెడ్లను ఎమ్మెల్యే కూన రవి...

సిక్కోలుకు కార్పొరేట్ కళ

- ప్రగతి పథంలో శ్రీకాకుళం, ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట పట్టణాలు
- విద్య, వైద్యం, వాణిజ్య రంగాల్లో దినదినాభివృద్ధి


అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: విద్య, వైద్యం, వ్యాపారం.. ఇలా ప్రతి రంగంలోనూ శ్రీకాకుళం, ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట పట్టణాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయి. ఒకప్పుడు హోల్‌సేల్‌గా కొనుగోలు చేయాలన్నా.. నాణ్యమైన వస్తువులు కావాలన్నా పొరుగునున్న విజయనగరమో.. విశాఖపట్నమో వెళ్లాల్సి వచ్చేది. కానీ, గత ఐదేళ్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయి. కార్పొరేట్ వాణిజ్య సంస్థలు ఇక్కడ తమ బ్రాంచ్‌ల్ని ఏర్పాటు చేశాయి. వస్త్ర దుకాణాల దగ్గరి నుంచి జ్యూయలరీ వరకు శ్రీకాకుళమే పెద్ద మార్కెట్‌గా ఇప్పుడు తయారైంది. ట్రెండ్‌కు తగ్గట్టుగా అవసరమైనవన్నీ ఇక్కడే దొరుకుతున్నాయి.

షాపింగ్ కేరాఫ్ అడ్రస్‌గా శ్రీకాకుళం ..


నగరంలోని పాలకొండ రోడ్డు, జీటీ రోడ్డు, సూర్యమహల్ నుంచి పెదపాడు వరకు షాపింగ్ మాల్స్, కార్పొరేట్ దుకాణాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. హోటల్ రంగమైతే చెప్పక్కర్లేదు. ఇక్కడ దొరికిన రుచులు మరెక్కడా లేని విధంగా ప్రత్యేక డిష్‌లు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక, టెక్నాలజీతో కూడిన వాహనాలు ఇప్పుడిక్కడ దొరుకుతున్నాయి. విద్యా పరంగా సిక్కోలు కీర్తి పతాకం ఉవ్వెత్తున ఎగురుతోంది. నగరంలోని డే అండ్ నైట్, రైతుబజారు రోడ్ ఆస్పత్రులకే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సాధారణ జబ్బు నుంచి కేన్సర్ వరకు ఇక్కడే వైద్యం దొరుకుతోంది.

● ఎడ్యుకేషనల్ హబ్‌గా ఆమదాలవలస..



ఉద్దండ నాయకుల పురిటిగెడ్డగా ఉన్న ఆమదాలవలస గత ఐదేళ్లుగా కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తోంది. సరికొత్త కాలేజీలతో ఎడ్యుకేషన్ హబ్‌గా రూపాంతరం చెందింది. వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ వంటి వినూత్న విద్యాలయాలు ఇక్కడ ఊపిరిపోసుకున్నాయి. దీంతో రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం వస్తూ ఆమదాలవలస కీర్తిని మరింత పెంచుతున్నారు. దీనికి సమాంతరంగా వాణిజ్య రంగం కూడా పురోగాభివృద్ధి దశలో సాగుతోంది. జిల్లా కేంద్రంగా ఆమదాలవలస రైల్వేస్టేషనే ప్రధాన స్టేషన్ కావడంతో ప్రయాణికుల రాకపోకలు పెరిగి హోటళ్లు, రెస్టారెంట్లు వెలుస్తున్నాయి.

● అభివృద్ధి బాటలో పాతపట్నం..



రాష్ట్రంలో అత్యల్ప తలసరి ఆదాయం ఉన్న పాతపట్నం ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఒడిశా సరిహద్దు పట్టణంగా ఏజెన్సీ గ్రామాలకు పెద్ద కేంద్రంగా ఆస్పత్రులతో ఆరోగ్య పరంగా ప్రగతిని సాధించిందని చెప్పుకోవచ్చు. కాలానుగుణంగా మారిన మార్పులు, అభివృద్ధితో పాతపట్నం ఒడిశా నుంచి వచ్చే వారికి ప్రధాన ముఖద్వారంగా నిలిచింది.

● కమర్షియల్ రంగానికి కేరాఫ్‌గా నరసన్నపేట..



జ్యూయలరీలో ఉత్తరాంధ్రలోనే నరసన్నపేటకు ప్రత్యేక పేరు ఉంది. బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు మన జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. షాపింగ్ మాల్స్ సైతం ఐదేళ్లుగా విపరీతంగా పెరిగాయి. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రతి షాపింగ్ మాల్స్ దాదాపుగా నరసన్నపేటలోనూ ఉండటంతో కమర్షియల్‌గా కూడా అభివృద్ధి చెందుతోంది.

అత్యాధునిక సాకర్యాలతో శ్యామ్‌ప్రభ ఆస్పత్రి



పాతపట్నం: పట్టణంలోని బాలాజీనగర్‌లో అత్యధునిక సౌకర్యాలతో శ్యామ్‌ప్రభ ఆస్పత్రిలో వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ మిర్యబెల్లి సంతోష్‌బాబు తెలిపారు. అన్ని రకాల ఎముకలు, కీళ్ల సమస్యలకు చికిత్సలు చేస్తున్నామని చెప్పారు. గర్భిణులకు సంబంధించిన చికిత్సలను అందిస్తున్నట్లు సంతోష్‌బాబు వివరించారు.

–డాక్టర్ మిర్యబ్బెల్లి సంతోష్‌బాబు, శ్యామ్‌ప్రభ ఆస్పత్రి, పాతపట్నం

70 ఏళ్ల నమ్మకం.. తమ్మన సాంబమూర్తి అండ్ సన్ జ్యూయలర్స్



ఆమదాలవలస : ఏడు దశాబ్దాలుగా ఆమదాలవలస పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ నమ్మకమైన, నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు తమ్మన సాంబమూర్తి అండ్ సన్ జ్యూయలరీ షాప్ యజమాని తమ్మన రామకృష్ణారావు తెలిపారు. కస్టమర్ల కోరిక మేరకు 11 నెలల గోల్డ్ స్కీమ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్కీమ్‌లో భాగంగా కస్టమర్లకు నచ్చిన డిజైన్లతో ఆభరణాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. విభిన్న రకాలైన వెండి వస్తువులు, ఆభరణాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

– తమ్మన రామకృష్ణారావు, దుకాణ యజమాని

క్యాన్సర్‌పై అప్రమత్తం



మహారాణిపేట: జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు ఉంటున్నారు. వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవన శైలిమార్పుల ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణ అందుతోంది. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

– డాక్టర్ బెల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

శీతాకాలంలో జాగ్రత్తలు అవసరం

శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండటం వల్ల చిన్న పిల్లల్లో దగ్గు, ఆయాసం ఎక్కువగా వస్తున్నాయి. అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. యువతకు గుండె సమస్యలు వస్తున్నాయి. వీటిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఒత్తిడికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

–డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌కుమార్, సన్‌రైజ్ ఆస్పత్రి అధినేత

మెరుగైన వైద్యానికి చిరునామా 'కనకదుర్గ నర్సింగ్ హోమ్'



పాతపట్నం: శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండటం వల్ల చిన్నపిల్లల్లో దగ్గు, ఆయాసం ఎక్కువగా వస్తుంది. ఈ నేపథ్యంలో చిన్నపిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. పాతపట్నం ఆల్‌ఆంధ్రరోడ్డు కూడలిలోని కనకదుర్గ నర్సింగ్ హోమ్ ఆస్పత్రిలో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం. 30 ఏళ్ల సుదీర్ఘమైన అనుభవం కలిగిన స్త్రీ వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారు.

– డాక్టర్ జి.వేణుగోపాల్, చిన్నపిల్లల వైద్యనిపుణుడు, కనకదుర్గ నర్సింగ్ హోమ్, పాతపట్నం

క్యాన్సర్ నివారణ సాధ్యమే..

ఉత్తమ విద్యకు చిరునామా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్

ఇటీవల జరిగిన సైన్స్ ఫెయిర్‌లో గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 269 అంశాలపై నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా జాతీయ స్థాయి పరీక్షలైన ఐఐటీ, నీట్ పరీక్షలకు సిద్ధం చేసేలా, మారుతున్న విద్యా ప్రణాళికలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో డే అండ్ రెసిడెన్సియల్ కళాశాలలను ప్రారంభించిస్తున్నట్టు స్కూల్ అధినేత కెమిస్ట్రీ ప్రసాద్ తెలిపారు.

◆ అత్యుత్తమ సోలార్ విద్యుత్ సేవలకు..

ప్రతి ఇంటికి రూ.78 వేల సబ్సిడీతో సోలార్ ద్వారా ఉచిత విద్యుత్ అందించేందుకు పీఎం సూర్య ఘర్ యోజన ప్రారంభమైంది. రోజుకి 12యూనిట్లు ఉచితంగా లబ్ధిదారులు వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.90చొప్పున గ్రిడ్‌కు విక్రయించుకోవచ్చనని ఆర్‌కే సోలార్ టెక్ సెల్యూషన్ అధినేత పప్పల రమేష్ తెలిపారు. ఇదే జిల్లాలో విరాట్ మోడీ సోలార్ సిటీ సంస్థ కూడా సోలార్ ఉచిత విద్యుత్ సర్వీసు సేవలు అందిస్తూ మంచి పేరు పొందింది.

జయలక్ష్మి సుజుకీలో క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లు

సంక్రాంతి సందర్భంగా ప్రతి స్కూటర్ కొనుగోలుపై రూ.3వేల క్యాష్‌బ్యాక్‌తో పాటు ఉచితంగా హెల్మెట్ అందిస్తున్నామని, జిక్సర్ బైక్‌పై 10సంవత్సరాల ఇంజిన్ వారంటీతో పాటు రూ.20 వేల డిస్కౌంట్ ఇస్తున్నట్టు జయలక్ష్మి సుజుకి ఆటోమొబైల్స్ సంస్థ అధినేత అంధవరపు లక్ష్మణరావు తెలిపారు. సీ బుక్ తీసుకుని ఓల్డ్ బైక్ ఎక్స్ఛేంజ్ చేస్తే రూ.10వేల డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు.

◆ 'సాయి స్వర్ణ పేలస్'లో తగ్గింపు ధరలు

సంక్రాంతి సందర్భంగా సాయి స్వర్ణ పేలస్, సాయిబాబా పేలస్‌లో జ్యూయలరీ ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఈ నెల 26న లక్కీ డ్రా తీసి, అద్భుతమైన బహుమతులు ఇవ్వనున్నట్టు ఆ సంస్థల అధినేత నానాజీ బ్రదర్స్ చెప్పారు. వెండి రెగ్యులర్ ఆభరణాలను కిలో కొనుగోలు చేస్తే రూ.6వేల తగ్గింపు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశం జనవరి 20 వరకే వర్తిసుందన్నారు.

మెడికల్ కోర్సులకు కేరాఫ్ అడ్రస్‌గా బొల్లినేని మెడిస్కిల్స్

పారా మెడికల్ డిప్లమో కోర్సుల్లో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ బొల్లినేని మెడీ స్కిల్స్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి భవిష్యత్ కల్పించిందని సంస్థ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. బీఎస్సీ పారామెడికల్, నర్సింగ్ 2024–25 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. జీడీఏ, హెల్త్‌కేర్ బిల్లింగ్ కోర్సులు హైదరాబాద్, విశాఖపట్నంలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్కిల్ డెవలపింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫుడ్ అండ్ బేవరేజెస్ అసోసియేషన్, ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటింగ్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు.

◆ నమ్మకం.. నాణ్యతకు చిరునామా 'సృష్టి'

నమ్మకమైన ధరకు, నాణ్యత గల సరుకులను అందించడంలో సృష్టి డిపార్ట్‌మెంటల్ స్టోర్ వినియోగదారులకు నమ్మకంగా నిలిచిందని సృష్టి హైపర్ స్టోర్స్ అధినేత సతీష్ తెలిపారు.

'కె.నారాయణ'లో నాణ్యమైన విద్యా బోధన

కాశీబుగ్గ: విద్యకు కొత్త అర్థాన్ని ఇస్తూ విద్యార్థుల జీవితాలకు కొత్త దిశను ఇచ్చే ప్రయాణంలో మందస మండలం కుంటికోట గ్రామంలో ఉన్న కె.నారాయణ హైస్కూల్ మార్గదర్శకంగా నిలుస్తోంది. 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తోంది. అత్యుత్తమ హాస్టల్ వసతి కలిగి, నాణ్యమైన విద్యనందిస్తోంది. పాఠశాల కేవలం చదువు నేర్పే స్థలం మాత్రమే కాదని.. భవిష్యత్ నాయకులను, విజేతలను తీర్చిదిద్దే పునాదిలాంటి సంస్థ తమదని నిర్వాహకులు చెబుతున్నారు.

CAPACITY OF THE RTS SYSTEM	TOTAL PROJECT COST	SUBSIDY AMOUNT(₹)	NET PAYABLE BY THE CONSUMER AMOUNT	SPACE REQUIRED SFT	UNITS GENERATE PER MONTH
2 KW	1,44,000	60000	84,000	112	240
3 KW	2,06,400	78000	1,28,400	168	360
4 KW	2,59,600	78000	1,81,600	224	480
5 KW	3,24,500	78000	2,46,600	280	600
6 KW	3,89,400	78000	3,11,400	336	720
7 KW	4,54,300	78000	3,76,300	392	840
8 KW	5,19,200	78000	4,41,200	448	960
9 KW	5,84,100	78000	5,06,100	504	1080
10 KW	6,49,000	78000	5,71,100	560	1200